ChimataMusic.com
Patha Patala Parnasala

# ఎవరికి తెలుసు.. చితికిన మనసు.. చితిగా రగులునని

చిత్రం: మల్లెపూవు (1978)

పాడినవారు: బాలు

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

వలపు కోయిలలు పాడే వసంతం నీ సొంతం

మల్లెల మంటలు రేగిన గ్రీష్మం నా గీతం!

పున్నమి పువ్వై నవ్విన వెన్నెల నీ ఆనందం

ఆ వెన్నెలతో చితి రగిలించిన కన్నులు నా సంగీతం!!

ChimataMusic.com
Patha Patala Parnasala

ఎవరికి తెలుసు చితికిన మనసు చితిగా రగులునని

ఎవరికి తెలుసు..

ఎవరికి తెలుసు.. చితికిన మనసు చితిగా రగులునని

ఆ చితిమంటల చిటపటలే నాలో పలికే కవితలని

ఎవరికి తెలుసు..

చరణం 1:

మనసుకు మనసే కరువైతే.. మనిషికి బ్రతుకే బరువైతే

మనసుకు మనసే కరువైతే.. మనిషికి బ్రతుకే బరువైతే

చీకటి మూగిన వాకిట తోడుగ నీడై నా దరి నిలువదనీ

చీకటి మూగిన వాకిట తోడుగ నీడై నా దరి నిలువదనీ

జగతికి హృదయం లేదనీ.. ఈ జగతికి హృదయం లేదనీ

నా జన్మకు ఉదయం లేనే లేదనీ

ఆ ఆ ఆఆఆ ఆ ఆ ఆ ఆ

ఎవరికి తెలుసు..

ఎవరికి తెలుసు.. చితికిన మనసు చితిగా రగులునని

ఆ చితిమంటల చిటపటలే నాలో పలికే కవితలని

<u>చరణం 2:</u>

గుండెలు పగిలే ఆవేదనలో.. శృతి తప్పినదీ జీవితం

గుండెలు పగిలే ఆవేదనలో.. శృతి తప్పినదీ జీవితం

నిప్పులు చెరిగే నా గీతంలో నిట్టూరుపులే సంగీతం

నిప్పులు చెరిగే నా గీతంలో నిట్టూరుపులే సంగీతం

ChimataMusic.com

ప్రేమకు మరణం లేదనీ.. నా ప్రేమకు మరణం లేదనీ

Patha Patala Parnasala

నా తోటకు మల్లిక లేనే లేదనీ

ఆ ఆ ఆఆఆ ఆ ఆ ఆ ఆ

ఎవరికి తెలుసు..

ఎవరికి తెలుసు.. చితికిన మనసు చితిగా రగులునని

ఆ చితిమంటల చిటపటలే నాలో పలికే కవితలని

ఎవరికి తెలుసు.. ఊ ఊ ఊ..